# “రాజ్యము, బలము, మహిమ నీవైయున్నవి”

మత్తయి 6:9–13లోని శిష్యుల ప్రార్థన American Standard Versionలో – “దుష్టునినుండి మమ్మును తప్పించుము” అనే దానితోనే అంతమౌతుంది. The New American Standard Bible అందమైన దాని ముగింపును చేర్చుతుంది: “[ఎందుకనగా రాజ్యము, బలము, మహిమ నిరంతరము నీవైయున్నవి, ఆమెన్.]” (మత్తయి 6:13).

J. W. McGarvey ఈ మాటలు దైవప్రేరేపితము కాని చేర్పులని సంపూర్ణంగా ఒప్పింపబడ్డాడు. అతడిలా అన్నాడు, “ఈ స్తుతి పలుకు క్రొత్తగా కల్పించి చేర్చుటగా నిరాకరించబడింది.”[1] ఈ చివరి మాటలను చేర్చడానికి కొంత రుజువున్నట్టు మనం ఎరగాలని ASV యొక్క తర్జుమాదారులు కోరారు, ఎందుకంటే వారి ఫుట్‌నోట్ యిలా వ్రాయబడింది, “కొద్ది మార్పులతో, అనేక ప్రమాణాలు, కొన్ని ప్రాచీనమైనవి, ఎందుకనగా రాజ్యము, బలము, మహిమ నిరంతరము నీవైయున్నవి. ఆమెన్” అని చేర్చుతాయి.

ఈ ముగింపుతో ఎరుకైయున్న కొన్ని ప్రాచీన ప్రమాణాలు చాల గౌరవింపదగినవే. “W” లేక Washington (అది Washington, D.C.లో భద్రపరచబడినందున) అని పిలువబడే గ్రీకు క్రొత్త నిబంధన చేతి ప్రతిలో ఈ మాటలు కన్పిస్తాయి. Albert Huck[2] “W” హస్త ప్రతిని అయిదవ శతాబ్దపు కాలంనాటిదంటాడు, *International Standard Bible Encyclopedia*[3] ఏమో “4వ శతాబ్దపుదై యుండవచ్చునంటుంది.” *Theta*[4] అనే గ్రీకు హస్త ప్రతిలో పొడవైన ముగింపు ఉంది (ఏడు, తొమ్మిది శతాబ్దాల మధ్య కాలం నాటిదని యిది చెప్పబడింది). ఇటీవల పాండిత్యం *Theta*కు అధికమైన బలమునిస్తుంది. ఈ ఎరుకైన ముగింపు పాత లాటిన్ హస్త ప్రతి fలో కన్పిస్తుంది, యిది ఆరవ శతాబ్ద కాలంగా పేర్కొనబడింది. Peshitta Syriacలో కూడా యిది కన్పిస్తుంది, దీనిని గూర్చి సహోదరుడు McGarvey యిలా అన్నాడు:

> మనం యుగంలోని రెండవ శతాబ్దంలో అది చేయబడినట్టు రుజువు చేయడానికి అనేక ఆధారాలు జతకూడాయి, మరియు క్రొత్త నిబంధనకు సంబంధించి ఆది లేఖకుల కలములనుండి యింకా వంద సంవత్సరాలు నిండకముందే అందింపబడిన గ్రీకు మూల గ్రంథంనుండి అది సంగ్రహింపబడింది. ఆ కాలంనుండి నేటివరకు సిరియన్ క్రైస్తవుల కామన్ బైబిలుగా ఉంది, వారు దానిని ప్రత్యేకించి ప్రయివేట్ ఆరాధనలో వాడుతున్నారు. … బైబిలికల్ క్రిటిసిజం పర్పసస్ నిమిత్తం వెర్షన్స్ అన్నిటిలో అది బహు విలువైనది.[5]

కొన్ని ప్రాచీన ప్రతులలో ఈ అందమైన స్తుతి ఉన్నప్పటికిని, ఎక్కువ ముఖ్యమైనది దీనిని (ఒమిట్) పరిహరిస్తుంది. ఏదియెలాగున్నా, ప్రశ్నలో ఉన్న మాటలచే వ్యక్తపరచ

బడిన ఆ ఆలోచనలు లేఖనానుసారమైనవే (1 దినవృ. 29:11; 2 తిమోతి 4:18; యూదా 25లను చూడు). ఈ పదాల ప్రయోగం చేర్చబడిందని ఎవడును నిశ్చయంగా భావించలేని కారణాన, దీనికి కేటాయించిన సమయం వ్యర్థం కాదు.

"రాజ్యము, బలము, మహిమ నిరంతరము నీవైయున్నవి, ఆమెన్" (NASB) అనేటప్పుడు గాఢమైన పొగడ్త, స్తుతి దైవ భయము నీ హృదయాన్ని నింపాలి. నీ స్వాతంత్ర్య భావాన్ని వదలుకొని నిన్ను నీవు పూర్తిగా దేవుని పాదముల వద్ద పడవేసికొంటున్నావ్. నీ నాలుక స్తుతితో ఉప్పొంగుతుంది. సమూహంలోనో లేక ఒంటరిగానో కంఠత చెప్పినట్టు వల్లివేస్తే ఈ మాటలు కేవలం హాస్యాస్పదంగాను, వ్యర్థంగాను ఉంటాయి – కాని వినయంతో కూడిన కృతజ్ఞతా పూర్వకమైన హృదయంనుండి అవి నిజంగా పొర్లి వచ్చినట్టయితే, అంతకంటె ఘనత మరేదీలేదు.

## "రాజ్యము" అంటే అర్థం

"రాజ్యము నీది" అని నీవన్నప్పుడు, నీ అర్థమేమి? ప్రార్థించుడని ప్రభువు తన శిష్యులకు నేర్పిన దినాల్లో రాజ్యము ఉనికిలో లేదు. రాజ్యము వచ్చుగాక అని ఆయన వారిని ప్రార్థించమన్నారు. అప్పుడు, ఈ విన్నపంలో రాజ్యము ఉనికిలో ఉన్నట్టును అది దేవునికి చెందినదైయున్నట్టు మాట్లాడుతున్న దీని భావమేమి? "రాజ్యము" అని తర్జుమా చేయబడిన *basileia* అనే పదానికి "రాజ్యము" అనే అర్థం మాత్రమే గాక, "రాజ్యాధి కారము, రాచరికము, ఆధిపత్యము, ఏలుబడి" అనే అర్థం కూడా వస్తుందని Joseph Henry Thayer[6] అన్నాడు. అప్పటికి రాజ్యము ఉనికిలో లేకున్నను అది వాగ్దానం చేయబడియుంది ("నీ రాజ్యము వచ్చు గాక"; మత్తయి 6:10) ఇంతకు అది ఏమి? నిశ్చయముగా, పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును అని దానియేలు చెప్పింది యిది కాదు (దానియేలు 2:44); ఎందుకంటే, క్రీ.శ. 30లో పెంతెకొస్తు దినానికి ముందు, దేవునికి చెందిన రాజ్యము ముందునుండి ఉనికిలోనే ఉంది. అంతకు వెయ్యేండ్లకు ముందుగా, దేవుని స్తుతించుతూ దావీదు దానిని గూర్చి పలికాడు: "రాజ్యము నీది" (1 దినవృ. 29:11). శిష్యుల ప్రార్థనలోని చివరి విన్నపం దావీదు మనస్సులో ఉన్నదే; కీర్తన రచయిత యొక్క భావమే థేయర్ "రాజ్యాధికారము, రాచరికము, ఆధిపత్యము, ఏలుబడిగా" యిచ్చాడు.[7]

ఈ తరువాత భావము తెలియజేసే ఆలోచన ఏమి? అంటే, సమస్తమును దేవుని పరిపాలన క్రింద ఉందని దాని అర్థం: "ఆధిపత్యము అధికారము నాయకత్వము నీవే" ఇది దేవుని యొక్క విశ్వం, మరియు ఉన్నదంతా తన ఉత్తరువు ప్రకారమో లేక తన అనుమతి ప్రకారమో ఉంటుంది. ఆయనకు అపరిమితమైన రాజ్యాధికారం ఉంది. బైబిలు దేవునికి మనం ఆలాటి అధికారాన్ని ఆరోపించినప్పుడు, ఆకాశమునకును భూమికిని దేవుడైయున్న వానిని మనం ఘనపరచుతున్నాం. జనముల దేవతలు కేవలం విగ్రహములని (కీర్తన. 96:5), అవి చూడను, వినను, గ్రహింపను చేతగానివని మనం ఎలుగెత్తి పలుకుతున్నాం (దానియేలు 5:23). గర్వము మరియు వివేకము (తననే – దేవుడిగా

చేసికొనడం మరియు మనస్సు – ఆరాధన) అనేవి వ్యర్థములు –బలహీనములునై యున్నాయి. మనం ఎక్కడ నిలిచియున్నామో దేవునికి ఎరుక చేసికొంటున్నాం:

> దేవతలనబడినవారును ప్రభువులనబడినవారును అనేకులున్నారు. ఆకాశమందైనను భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయననుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; ఆయనద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయనద్వారా కలిగినవారము (1 కొరింథీ. 8:5, 6).
>
> యెహోవా రాజ్యము చేయుచున్నాడు (కీర్తన. 93:1)
>
> నీవే అద్వితీయ దేవుడవు (కీర్తన. 86:8).

జలప్రళయాన్ని గూర్చిన బబులోనియ పారంపర్యంలో దానికి సంబంధించిన దేవతలు[8] తగవులాడుకొని వారి మధ్య కోపతాపాలతో ఉండడం జరిగిందట,[9] బైబిలు దేవుడైతే అద్వితీయుడైయుండి నోవహును, దుష్టులను, సర్వలోకాన్ని సంపూర్ణంగా ఆయన ఆధీనంలో ఉంచుకొన్నవాడైయున్నాడు. బబులోనునుండి వచ్చిన కట్టుకథ దాని దేవతలను యజమానులుగా హెచ్చించలేదు; అవి నీళ్లను చూచి భయపడి "కుక్కలవలె భయంతో వంచుకున్నాయి." "రాజ్యము ఏలుబడి" నీది అని నీవన్నప్పుడు, "మన దేవుడైన యెహోవా అద్వితీయుడైన యెహోవా" అని నీవంటున్నావు (ద్వితీయో. 6:4). గాలియు సముద్రమును ఆయనకు లోబడుతున్నాయని, ఆయన మనలను పుట్టించినవాడని మనము ఆయన వారము, ఆయన మేపు గొర్రెలమని గుర్తిస్తున్నాం (కీర్తన. 100:3).

ప్రాచీన పారసీక మతమైన జొరాష్ట్రియనిజంలో, Ormazd (మేలు, వెలుగు సంబంధి) మరియు Ahriman (దుష్టత్వానికి, అంధకారానికి సంబంధి)[10] యనే యిద్దరు విరుద్ధమైన దేవతలుండేవారు. దానికి భిన్నంగా, బైబిలుకు ఒక్కడే దేవుడు వెలుగు, కాలంలో స్థలంలో (విశాలంలో) మనస్సు, పదార్థంలో మరియు ఆత్మలో సాటిలేనివాడు. అయితే లోకంలో ఉన్న చెడుగుకు యిది ఆయనను బాధ్యునిగా చేస్తుందా? లేదు. ఆయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు ఆయన నీతిపరుడు యథార్థవంతుడు (ద్వితీయో. 32:4), రాజ్యము, ఈ లోకము యొక్క సర్వ భౌమత్వం దేవునికి చెందుతుంది – దుష్టత్వం సంభవించడానికి ఆయన అనుమతించినప్పుడు, ఆయన యిలా అన్నాడు, "నేను వెలుగును సృజించువాడను అంధకారమును కలుగజేయువాడను సమాధానకర్తను కీడును కలుగజేయువాడను నేనే యెహోవా అను నేనే వీటినన్నిటిని కలుగజేయువాడను" (యెషయా 45:7).

పారసీకపు మతాన్ని ఎరిగిన, రాజైన కోరెషుతో దేవుడు ఈ మాటలు పలికినట్టు జ్ఞాపకముంచుకో. ఆధిపత్యము తనదేనని అతనికిని మనకందరికిని దేవుడు తెలియ జేస్తున్నాడు: "నేను యెహోవాను, మరి ఏ దేవుడును లేడు నేను తప్ప ఏ దేవుడును లేడు" (యెషయా 45:5).

దేవుని ఏలుబడిమీద ఒకవేళ దేవదూత తిరుగుబాటు చేసినా (యూదా 6),

అతడింకను దేవుని చేతిక్రిందనే ఉన్నాడు. మహా దినమున జరుగు తీర్పుకొరకు సంకెళ్లతో బంధించి భద్రం చేయబడియున్నాడు. అలాటి తిరుగుబాటుదారునికి రాజ్యము దేవునిదని తెలుసు; వణకుతో, రానున్న చిత్రహింస విషయమై వేదనపడుతూ ఉంటాడు. తోటలో ఆదాము హవ్వలను శోధించినట్టు జనులను శోధించడానికి అతడు అనుమతింపబడవచ్చు, అయితే అలాటి శోధనలు సహా అదుపులోనే ఉంచబడతాయి. పరలోకమందున్న దేవుడు సంపూర్ణ ఆధీనంలో ఉంచుకొంటాడు, యిష్టపడని సాతాను సహితం అదుపులోనే ఉండాలి. దేని విషయంలో దేవుడు అనుమతిస్తాడో, దాన్ని జరిగించడానికి అపవాది ఉరకలు వేస్తాడు; అయినా దేవుడు అదుపులో ఉంచుకొని తన ఉద్దేశమంతటికి అనుకూలంగా జరిగించుకుంటాడు. ఆయన దీనిని ఎలా చేయగలడు? ఆయన దాన్ని చేయగలడు ఎలాగంటే, రాజ్యము, ఏలుబడి ఆయనది. రాజులు తన అనుమతివలన పాలన చేస్తారు, ఎందుకంటే ఆయన రాజులకు రాజై అందరికి పైగా తన్ను తాను హెచ్చించుకొంటాడు.

క్రీ.శ. 30. పెంతెకొస్తు దినంనుండి, పరలోకంలోను, భూమిమీదను భూమి క్రిందను సమస్త అధికారాన్ని యిష్టపూర్వకంగా ఆయన తన అద్వితీయ కుమారునికి లోబరచాడు (మత్తయి 28:18; ఫిలిప్పీ. 2:10). ఇప్పుడు ఆ కుమారుడు తన సొంత రాజ్యానికి పిలువబడిన వారు, రాజ్య కుమారులకు రాజైయుండడం మాత్రమే గాక, ఆయన భూపతులకును అధిపతియైయున్నాడు (ప్రకటన 1:5). ఈలాగున ఆయన కాలాంతం వరకు కొనసాగుతాడు (1 కొరింథీ. 15:24), అప్పుడు రాజ్యమును తన తండ్రికి తిరిగి అప్పగిస్తాడు.

తప్పక, ప్రభువైన యేసుకు సర్వాధికారం అనుగ్రహించిన తండ్రి తన్ను తాను ఆయన ఆధీనం క్రింద ఉంచుకోలేదు. కుమారుడు రాజ్యాన్ని తండ్రికి అప్పగించేటప్పుడు ఆయన మనలను మనతోపాటు తన్ను తానును – ఘనుడగు దేవుడు "సర్వములో సర్వమగు" నిమిత్తము – అప్పగించుకొంటాడు (1 కొరింథీ. 15:28). వచింప శక్యము కాని ఆయన వరములకును కృపకును ఆయనకు మహిమ కలుగును గాక! ఆయన జ్ఞానమునకును సంకల్పమునకును స్తుతి కలుగును గాక!

> యెహోవా ఆకాశమందు తన సింహాసనమును
> స్థిరపరచియున్నాడు.
> ఆయన అన్నిటిమీద రాజ్యపరిపాలన చేయుచున్నాడు.
> యెహోవా దూతలారా,
> ఆయన ఆజ్ఞకులోబడి ఆయన వాక్యము నెరవేర్చు బలశూరులారా,
> ఆయనను సన్నుతించుడి.
> యెహోవా సైన్యములారా,
> ఆయన చిత్తము నెరవేర్చు ఆయన పరిచారకులారా,
> మీరందరు ఆయనను సన్నుతించుడి.
> యెహోవా ఏలుచుండు స్థలములన్నిటిలోనున్న ఆయన సర్వకార్యములారా,
> ఆయనను స్తుతించుడి (కీర్తన. 103:19–22).

## "మరియు బలము (లేక శక్తి)"

### భౌతికమైన శక్తి

దేవుని రాజ్యముయొక్క భావాన్ని మనం ధ్యానించినప్పుడు, శిష్యుల ప్రార్థనలోని చివరి విన్నపంలో రెండవదిగా ప్రసాదింపబడిన దానిని గూర్చి కూడా మనం నేర్చుకున్నాం: అది "బలము" లేక శక్తి. ఆయన సర్వశక్తిని మనం ధ్యానించినప్పుడు అబ్బురపడిపోతాం! ఆయన అద్భుతమైన మన భూమిని నిర్మించి, మనస్సు, పదార్థంతో నింపడం మాత్రమే గాక, ఆయన దానిని శూన్యం మీద వ్రేలాడదీశాడు (యోబు 26:7). ఆయన భౌతికమైన విశ్వం ఎంతటి విశాలమైనదంటే, నరునియొక్క బలీయమైన దూరదర్శిని దాని పరిమాణాన్ని కొలతవేయలేదు. రాత్రి పగలును కలిగించుతూ గంటకు వెయ్యి మైళ్ల వేగంతో మన భూమిని దాని యిరుసుమీద తిప్పడం మాత్రమే గాక, అదే సమయంలో వందకోట్ల మైళ్ల దూరమున్న అదృశ్యమైన మార్గంలో మన లోకాన్ని ఆయన సూర్యుని చుట్టు సెకండుకు 18 మైళ్ల వేగంతో తిప్పుతున్నాడు. ప్లూటో (Pluto) యొక్క మార్గం 31/2 బిలియన్ల మైళ్లు పొడుగు – సూర్యుని చుట్టు ప్లూటో ఒక్కసారి తిరిగి రావడానికి 248 సంవత్సరాల కాలం పట్టుతుంది. రేడియో సందేశం ప్రపంచం చుట్టు సెకండుకు పంపబడినట్టయితే, మన భూమిని చేరడానికి నాల్గు సంవత్సరాల కాలం పట్టుతుంది. "మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను? వీటి లెక్కచొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటన్నిటికిని పేరులు పెట్టి పిలుచువాడే గదా. తన అధిక శక్తిచేతను తనకు కలిగియున్న బలాతిశయముచేతను ఆయన యొక్కటియైనను విడిచిపెట్టడు" అని యెషయా 40:26 (ASV) లేఖనం Williamstown, Massachu settsలోని Williams College, Hopkins Observatory గోడమీద చెక్కబడింది. ఒకడు దైవప్రేరేపితుడే కానవసరం లేదు, కేవలం ప్రకృతికి సంబంధించిన దృష్టియే ఉంటే చాలు, మహా విశ్వం యొక్క ఊహాతీతమైన పరిమాణం విషయంలో దావీదుతో కలిసి మనం ముగ్ధులమౌతాం:

> నీ చేతిపనియైన నీ ఆకాశములను
> నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా
> నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు?
> నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?
> (కీర్తన. 8:3, 4; 33:6–9ని కూడా చూడు).

### ఆత్మసంబంధమైన శక్తి

భౌతిక సృష్టిని కలుగజేసిన దేవుని శక్తి భయాన్ని పుట్టిస్తుండగా, పాపులలోనుండి పరిశుద్ధులను గావించే ఆయన శక్తి అణకువను, పులకరింతను కలుగజేస్తుంది. రక్షించుటకు దేవుని – ఆయన చిన్న సువార్త ప్రసంగం కలిగించగలిగినంత శక్తి ఆటమ్‌లో దేవుడు పెట్టిన శక్తియంతటి కంటెను మించినదైయుంటుంది. బాంబులు భయపెట్టగలవు,

కాని అవి కన్వర్ట్ చేయలేవు. దేవుని ప్రేమను గూర్చి దేవుని బిడ్డ పాపితో మాట్లాడి నెమ్మదిగా సాధించగలిగింది భూసంబంధమైన ఏ శక్తియు సాధించలేదు. వినయముగల దేవుని సేవకుడు దేవుని జతపనివాడైయున్నాడు; మానవ ఆత్మమీద మోపడానికి దేవుని శక్తిని తెచ్చే సాధనంగా అతడు పని చేస్తాడు. సిలువ పైకి ఎత్తబడి, సమాధిలోనుండి లేపబడిన ప్రభువైన యేసునుగూర్చిన సువార్త సందేశం అతనిచే అందించబడింది. మెత్తని హృదయము గలవానిపై సువార్త తన పూర్ణ శక్తితో పని చేసినప్పుడు, ప్రభువైన యేసునకు బాప్తిస్మమందు తన్ను తాను అప్పగించుకొనడంలో ఏ బంధువో, ఏ ఎగతాళియో అతని ఆపలేవు. దేవుని శక్తి – ఉత్తరపు గాలిలోనో లేక సూర్య కిరణాలలోనో ఉన్న శక్తికి భిన్నంగా, స్వార్థపరమైన, పాపముతో చుట్టబడ్డ వ్యక్తిని (దేవుని స్వరూపంలో చేయబడిన వాడే) నూతన సృష్టిగా చేయడంలో దేవుని శక్తి పని చేస్తుంది. దేవుడు ఆశ్చర్య కార్యాలను జరిగిస్తాడు! (కీర్తన. 86:10 చూడు.) అపవిత్రుడైన మనుష్యుడు, పరలోకంయొక్క శక్తినిబట్టి, నీతికిని నిజమైన పరిశుద్ధతకును రూపాంతరం పొందగలడు.

**నిత్య శక్తి**

మనం తిరిగి జన్మించినందుకు ఉల్లసించి బహుగా కృతజ్ఞతాస్తుతులు చెల్లించుతాం, ఈ శరీరం లేకుండగనే మరల మనం జీవిస్తాం అని కూడా మనం ఆనందిస్తాం. విశ్వసించు మనయందు "ఆయన కనపరచు అపరిమితమైన తన శక్తినిబట్టి యిది నిజమైయుంటుంది" (ఎఫెసీ. 1:19ఎ). దేవునితో కూడ నిరంతరం జీవించడమే మన స్వాస్థ్యమై ఉంటుంది. "ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యం" వలన యిది జరుగుతుంది (ఎఫెసీ. 1:19బి, 20). "ప్రభువైన యేసును లేపినవాడు యేసుతో మిమ్మునుకూడ లేపి, మీతోకూడ తన యెదుట నిలువబెట్టునని" మనమెరుగుదుము (2 కొరింథీ. 4:14) మరియు సమస్తమును మనవే (1 కొరింథీ. 3:21).

దీనమైన, పాప శపితమైన, మర్త్యమైన ఈ శరీరాలను మహిమగల తన శరీరానికి సమ రూపమైనవాటిగా ఎలా మార్చుతాడు? అది ఎలాగో మనకు తెలియదు, గాని "మనలో కార్య సాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల" దేవునియందు మనం విశ్వసిస్తున్నాం (ఎఫెసీ. 3:20). సమస్తమును తనకు లోబరచుకొన జాలిన శక్తినిబట్టి (ఫిలిప్పీ. 3:21; KJV), విశ్వాసమందు బలహీనులము కాక, ఆయనను మహిమ పరచుతూ విశ్వాసమందు బలము పొందుతాం (రోమా 4:20). మనకు తొందర కలిగించే ఒకే ఒక విషయమేమంటే–తన శక్తినిబట్టి ఈ శరీరాలను ఆయన లేపగలగడం మాత్రమే కాదు, కాని విశ్వాసంలేని ఆత్మలను మండుచున్న నరకంలో పడవేయడానికి కూడా ఆయన శక్తిమంతుడైయున్నాడు (లూకా 12:5). ఆయన అలా చేయగోరడం లేదు గాని, అలా చేయడానికి ఆయన శక్తిమంతుడైయున్నాడు.

## "నిరంతరం మహిమ"

దేవుని ఏలుబడి ప్రశ్నింపబడనిది, మరియు ఆయన బలము సర్వోత్కృష్టమైనది. ఆయన మహిమ బహు ప్రకాశమానమైనది. మనలను ఉనికిలోనికి తెచ్చి తన కృపవలన మనలను విమోచించినవానికి అటు దేవతలేగాని యిటు నరులేగాని యిచ్చే ప్రతి ఘనతయు ఆయనకు తగినదై చెల్లుతుంది. అనేక కారణాల నడుమ సంఘాన్ని రూపుదిద్దినందుకు తండ్రికి మహిమ చెందాలి.

శ్రద్ధగా, నీటుగా కుట్టి, అందంగా రూపొందించిన పరుపును నేను చూచినప్పుడు, దానిని చేసిన వ్యక్తిని నేను చూడకపోయినా, "ఆ పరుపును రూపొందించిన ఆమెకు మహిమ కలుగును గాక" అని అసంకల్పితంగా నేను ఆలోచిస్తాను. కాలము సంపూర్ణ మైనప్పుడు – సంఘాన్ని, విమోచింపబడినవారిని, క్రొత్తగా జన్మించినవారిని, బయటికి పిలువబడినవారిని – దూతలు, ప్రధాన దూతయు చూచారు. దేవుని సంఘంగా రూపొందే పరిశుద్ధమైన జనులను పరలోకములోని ప్రధానులు అధికారులును చూచినప్పుడు, దేవుని జ్ఞానము బహుగా చూపించబడి ప్రదర్శింపబడింది. జగత్తు పునాది వేయబడక మునుపు దేవుని మనస్సులో ఏమి దాగియుందో వారు ఆశ్చర్యపడ్డారు – పాపులు పరిశుద్ధులుగా చేయబడే మార్గంలో దానిని ఉపయోగపరచినట్టు ఆయన జ్ఞానం ప్రదర్శింపబడింది. సంఘం యొక్క గొప్ప తనాన్ని దేవదూతలుగాని నరులుగాని ఆలోచించినప్పుడు, అతడు ధవళమైన మహా సింహాసనము వంక తిరిగి, తన ముసుగు తీసివేసికొని, "క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక, ఆమెన్" అని కేకలు వేయాలి (ఎఫెసీ. 3:21).

## "ఆమెన్"

శిష్యుల ప్రార్థనలోని చివరి విన్నపంలో కడపటి పదం హెబ్రీ పదంనుండి వచ్చింది (*amen*) "స్థిరపరచు, బలపరచు" అని దాని అర్థం "అది అలా అగును గాక," "అట్లగును గాక" అనే భావం బైబిలంతటిలో దానికుంది (ద్వితీయో. 27:15–26; 1 దినవృ. 16:36; నెహెమ్యా 8:6; రోమా 1:25; హెబ్రీ. 13:21). శిష్యుల ప్రార్థనను నీవు ధ్యానించేటప్పుడు దానికి క్రొత్తదైన భావం ఉండవచ్చు.

> యెహోవా, భూమ్యాకాశములయందుండు సమస్తమును నీ వశము; మహాత్మ్యమును పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందుచున్నవి; యెహోవా రాజ్యము నీది, నీవు అందరిమీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొని యున్నావు (1 దినవృ. 29:11; యూదా 24; 25లను కూడా చూడు).

---

సూచనలు

[1]J. W. McGarvey, *The New Testament Commentary,* vol. 1, *Matthew and Mark* (Lex-

ington, Ky.: N.p., 1875; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 64. [2]Albert Huck, *Synopsis of the First Three Gospels*, 9th ed., ed. Hans Lietzmann, trans. Frank Leslie Cross (New York: American Bible Society, 1936), XI. [3]గ్రీకు చేతి ప్రతి యొక్క పేరు గ్రీకు అక్షరాల్లో ఎనిమిదవ అక్షరంనుండి వచ్చింది. [4]Charles Fremont Sitterly, "Text and Manuscripts of the New Testament," in *International Standard Bible Encyclopedia*, ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 5:2953. [5] J. W. McGarvey, *Evidences of Christianity* (Cincinnati: Standard Publishing Co., 1886), 34. [6]C. G. Wilke and Wilibald Grimm, *A Greek-English Lexicon of the New Testament*, trans. and rev. Joseph H. Thayer (Edinburgh, Scotland: T. & T. Clark, 1901; reprint ed., Grand Rapids, Mich.: Baker Book House, 1977), 96-97. [7]Ibid. [8]Modernist S. R. Driver బైబిలుకు ఈ ట్రిబ్యూట్ యిస్తాడు, బబులోనీయుల వర్ణన (Creation and Deluge) అనేవి రెండును బహుదేవతావాదాలే; దానికి సంబంధించి బైబిలు వర్ణన పూర్తిగా (ఆది. 1 మరియు 6–9) "పవిత్రమైన హెచ్చింపబడిన ఏకేశ్వరవాదం" (Quoted in J. McKee Adams, *Ancient Records and the Bible* [Nashville: Broadman Press, 1946], 143). [9]George Frederick Wright, "The Deluge of Noah," in *International Standard Bible Encyclopedia*, ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 2:823. [10]A. H. Newman, *A Manual of Church History*, vol. 1, *Ancient and Mediaeval Church History* (*To A.D. 1517*), rev. and enl. (Philadelphia: American Baptist Publication Society, 1899), 36.